అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేస్తాం..

- డివిజన్‌లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటన
- పలు సమస్యలను ఏకరవు పెట్టిన ఎమ్మెల్యే , కార్పొరేటర్లు

కాప్రాడివిజన్‌లో పర్యటిస్తున్న జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజు

కాప్రా,జూలై 27:కాప్రాడివిజన్‌లో ఈస్ట్‌జోన్ జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు, కాప్రాసర్కిల్ డీసీ ముకుందరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. డివిజన్ పరిధి లోని ఫుట్‌బాల్ మైదానంను, కందిగూడ కమ్యూనిటీహాల్‌ను, పార్కును, ఇతర సమస్యాత్మక ప్రాంతాలను జడ్సీ పరిశీలించారు. డివిజన్ పరిధిలో ఎన్నో ఏండ్లుగా అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరం మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ కోరారు. ఫుట్‌బాల్ మైదానంలో ప్రేక్షకులు కూర్చునేలా సీటింగ్ గ్యాలరీని అభివృద్ధిపర్చాలని,కందిగూడలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను ఏర్పా టు చేయడంతో పాటు, పార్కును అభివృద్ధిచేయాలని, పలు ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు డివిజన్‌లో వార్డు కార్యాలయం భవనం నిర్మించేందుకు సత్వరం చర్యలు తీసుకోవాలని వారు జడ్సీని కోరారు. జడ్సీ సానుకూలంగా స్పందిస్తూ ఆయా అభివృద్ధిపనులకు సంబంధించి నిధులను త్వరలోనే కేటాయిస్తానని,వార్డు కార్యాలయం భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూశాఖను కోరనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్, వివిధ విభాగాల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పిస్తాం..

కుక్కల బెడదను అరికట్టడంపై బ్లూక్రాస్ సంస్థ చైర్మన్ అమలతో చర్చిస్తున్న మేయర్లు శాంతి, అజయ్‌యాదవ్

జవహర్‌నగర్, జూలై 27: కుక్కల దాడుల నుంచి జవహర్‌నగర్ ప్రజలకు రక్షణ కల్పిస్తామని మేయర్ శాంతి అన్నారు. ప్రముఖ బ్లూ క్రాస్ సొసైటీ చైర్మన్, ఫౌండర్ అమలతో జవహర్‌నగర్ మేయర్ శాంతి శనివారం మదాపూర్‌లోని కార్యాలయంలో కలిసి కార్పొరేషన్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ఇటీవల బాలుడిపై చోటుచేసుకున్న కుక్కల ఘటనను వివరించారు. ఈ సందర్భంగా అమల స్పందిస్తూ... కుక్కలకు సంతానోత్పత్తి నివారణ ఆపరేషన్‌ను చేయించాలని, క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు చనిపోవడం కలిచివేసిందని పేర్కొన్నారు. తెలంగాణలో వీధికుక్కల సంఖ్యను తగ్గించేందుకు బ్లూ క్రాస్ స్వచ్ఛంద సంస్థ తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం వీధికుక్కల సర్టిలైజేషన్ సమయంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏబీసీ ఫెసిలిటీలో అత్యాధునికి మౌలిక వసతులు ఉండాలన్నారు. మేయర్ శాంతి మాట్లాడుతూ జవహర్‌నగర్‌లో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని నివారించి ప్రజలకు ధైర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్, కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, కమిషనర్లు తాజ్ మోహన్‌రెడ్డి, రామలింగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన మేయర్, కార్పొరేటర్లు

పీర్జాదిగూడ, జూలై 27: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శనివారం పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి పలువురితో సహా పలువురు కార్పొరేటర్లు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగాకలిశారు. అనంతరం కార్పొరేషన్‌లో అవిశ్వాసతీర్మానం, పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడంపై చర్చించి, భవిష్యత్ కార్యచరణపై కేటీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి:ఎమ్మెల్యే



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 27: పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మెరుగైన చికిత్స కోసం అల్వాల్ డివిజన్‌కు చెందిన జి. ప్రేమ్‌కు రూ.24వేలు, కే.సురేష్‌కి రూ.24 వేలు, నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన డి శ్రీనివాస్‌కురూ.60వేలు,ఎ.అజయ్‌కుమర్‌కు రూ.18వేలు, వినాయక్‌నగర్ డివిజన్‌కు చెం దిన బండ శ్రీనుకు రూ.54వేలు, మౌలాలి డివిజన్‌కు చెందిన కిరణ్‌కుమార్‌కు రూ.18 వేలు, ఈస్ ఆనంద్‌బాగ్ డివిజన్‌కు చెందిన దానమ్మకు రూ.31 వేలు, బాలమనికి రూ. 27వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఇంటి వద్ద ఆరోగ్య సేవలు అందించడానికి బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, మల్కాజిగిరిలో ఏరియా దవాఖానలు సేవలందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చిన్నయాదవ్, సత్తయ్య, మల్లేష్‌గౌడ్, వసంతకుమార్, వీఎస్ రాజు, శరణగిరి, అరుణ్, వీరమణి, అంజయ్య,రామరావు మహేశ్ ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

రామంతాపూర్,జూలై 27 : చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మం గారి ఆలయం నుంచి మల్లికార్జున్‌నగర్ వరకు చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం స్టాండింగ కమిటి మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. అనంతరం గీతా మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రణాళికాబద్ధంగా డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. సీవరేజీ పనులు పూర్తైన వెంటనే మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని వీధుల్లో సీసీ రోడ్లు దశల వారీగా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్

నాచారంలోని అకాడమిక్ హైట్స్‌లో విద్యార్థుల విన్యాసాలు

డీఎస్‌జీలో బోనాలతో విద్యార్థినులు

పలు పాఠశాలల్లో బోనాల సంబురాలు

ఉప్పల్, జూలై 27 : నాచారంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో బోనాల ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి వేషధారణ, పోతురాజుల విన్యాసాలు, బోనాల సమర్పణ, తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చిలుక శివకుమార్ మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టతను తెలియజేసేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ కల్పన, ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఎస్‌జీలో ...

నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఇంటర్నేషనల్ టైగర్ డేను వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ కె.నవనీతరావు, ఎండీ నవీన్‌కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాల విశిష్టతను తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టారు. బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుమమీనన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం

అదృశ్యమైన శంకర్, రఘు (ఫైల్)

పీర్జాదిగూడ, జూలై 27: వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... పీర్జాదిగూడ బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న శంకర్ (41)సికింద్రాబాద్‌లో మిల్క్ పాయింట్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 24న రోజూ మాదిరిగానే ఉదయం మిల్క్ పాయింట్‌కు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం తెలిసిన వారి వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడు ...

చెంగిచర్లలో నివాసం ఉంటున్న వంగవీర రఘు (52) భువనగిరి యాదాద్రి జిల్లా అనంతారంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈనెల 22వ తేదీన ఇంటి నుంచి పాఠశాలకు వెళ్తున్నాని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

250ఎస్ బస్సును పునరుద్ధరించాలి

మల్లాపూర్, జూలై 27: కొన్ని సంవత్సరాలుగా చెంగిచెర్ల బస్ డిపో నుంచి 250ఎస్ మల్లాపూర్ శక్తిసాయినగర్ మీదుగా పంజగుట్ట, ఈసీఐఎల్‌కు వెళ్లే బస్సు 5 సంవత్సరాలుగా రావడం లేదని, దీంతో మల్లాపూర్ పలు కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సంఘ సేవకుడు ఎస్వీ కిట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం చెంగిచెర్ల డిపో మేనేజర్ కె. కవితకు 250ఎస్ బసును పునరుద్ధరించాలని శనివారం వినతి పత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ బస్‌ను యథావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

ఘట్‌కేసర్,జూలై27: మండల పరిధి అవుషాపూర్ గ్రామంలో శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం విగ్రహానికి నాయకులు,కార్యకర్తలు,యువకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణ రక్షణ

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 27 : సీపీఆర్‌తో గుండెనొప్పి బారిన పడి వారి ప్రాణాలను రక్షించవచ్చని డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పోర్టికో వద్ద సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రజల్లో 2 శాతం మంది మాత్రమే సీపీఆర్‌పై అవగాహన కల్గి ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పొందడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

డ్రగ్స్ జీవితాలను నాశనం చేస్తుంది..

అల్వాల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో యాంటి డ్రగ్స్ పోస్టర్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మల్కాజిగిరి, జూలై 27: డ్రగ్స్ వాడడకంతోజీవితాలు నాశనమవుతాయని నార్కోటిక్ డీఎస్పీ సుబ్బిరాం రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో యువత మెలుకో అంటు డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సుబ్బిరాం రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి అందరు సహకరించాలని అన్నారు. డ్రగ్స్ గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ గోపి, ప్రిన్సిపాల్ సునీర్ నాగి, యువత మెలుకో నిర్వాహకులు పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

మేడ్చల్, జులై 27: మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం సహాయనిధి కింద ఆర్థిక సాయం మంజూరైంది.గ్రామానికి చెందిన రాజమణికి రూ. 19,500, శారదకు రూ.20,500 మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను మాజీ మంత్రి మల్లారెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పాల్గొన్నారు.

ప్యాకెట్‌లో ఫంగస్ చిప్స్



శామీర్‌పేట, జులై 27: ఓ కంపెనీకి చెందిన చిప్స్ ప్యాకెట్‌లోఫంగస్‌తో ఉన్న చిప్స్ వచ్చిన ఘటన మూడుచింతపల్లి మండలం కేంద్రంలో జరిగింది. స్థానికంగా ఉన్న గిరీష కిరాణ దుకాణంలో ఓ కొనుగోలుదారుడు శనివారం ఓ కంపెనీకి చెందిన చిప్స్ ప్యాకెట్‌ను కొనుగోలు చేశాడు.ఇంటికి వెళ్లి చూసే సరికి ఆ ప్యాకెట్‌లో ఫంగస్‌తో ఉన్న చిప్స్ దర్శనమిచ్చాయి. వెంటనే అతడు తహసీల్దారుఫిర్యాదు చేయగా డిప్యూటీ తహసీల్దార్ నాగజ్యోతి, ఆర్ఐ రాఘవసాగర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. సదరు చిప్స్ ప్యాకెట్‌ను సీజ్ చేశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఆనంద్‌బాగ్ చౌరస్తాలో జారి పడిన వాహనదారులు

మల్కాజిగిరి, జూలై 27: మురుగు నీరు రోడ్డుపై పారుతుండడంతో అందులో అయిల్ కలవడంతో వాహనదారులు జారి పడ్డారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్ చౌరస్తాలో గ్రిన్ సిగ్నల్ పడడంతో వాహదారులు ముందు కు వెళ్తూ అకస్మాతుగా రోడ్డుపైన జారి కింద పడడంతో ఒక్కసారిగా వాహనదారులు ఆందోళన చెందారు. ఇక్కడి పరిస్థితులను పరిశీలిస్తే మురుగు నీటితో పాటు అందులో అయిల్ పారడంతో ప్రమాదాలు జరిగినట్లు గుర్తించారు. వెంటనే వాహనాల రాకపోకలను ఆపి పైపుతో నీటిని కొట్టి రోడ్డును శుభ్రం చేశారు.

స్థానికంగా ఉన్న వివిధ వ్యాపార షాపులనుంచి వ్యర్థాలతో పాటు అయిల్‌ను మురుగు నీటి కాలువలలో పోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్థానికం గా ఉన్న హోటల్స్‌తో పాటు ఇతర వ్యాపా ర సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాని స్థానికులు కోరుతున్నారు.

బోనాల పండుగకు మాజీ మంత్రికి ఆహ్వానం

మల్కాజిగిరి, జూలై 27: బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరిలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగకు హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును శనివారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, వరుణ్ తేజ, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్టు

కీసర, జూలై 27: చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య కథనం ప్రకారం..ఈనెల 22న నాగారం మున్సిపాల్టీ శ్రీ వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన స్వరూప మెడలో నుంచి కొత్తోజు సందీప్‌చారి బంగారు గొలుసును తెంపు కొని ఆమెను తోసిసి పారేశాడు. శనివారం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా సందీప్‌చారి అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్‌తో పాటు మరో రెండు ఇండ్లలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. బంగారు గొలుసును తాకట్టు పెట్టిన్నట్లు తెలిపారు. గతంలో జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో చైన్‌స్నాచింగ్ కేసుల్లో జైలుశిక్ష అనుభవించాడని పోలీసులు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి పోలీసులు రిమాండ్ చేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

నేరేడ్‌మెట్, జూలై 27: మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఆంజనేయ స్వామి, సంతోషిమాత, వేంకటేశ్వరస్వామి ఆలయాల పునర్నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయపునర్నిర్మాణ ధాతలు చింతల మల్లేష్ గౌడ్ , మండల రాధా కృష్ణ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రంగ విజయ్‌కుమార్, పడాల నాగారాజు, సాయి ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు వైద్య శిబిరం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉప్పల్, జూలై 27 : నాచారంలోని సీనియర్ సిటిజన్స్ ఎస్వీబీఎస్ కార్యాలయంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినీత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యబృందం పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, బీజేపీ సీనియర్ నాయకుడు మోహన్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సాయిబాబా, శ్రీశైలం, నాగేశ్వర్, జగనాథం, ఎల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **C.Naveen Kumar,** the owner of Flat No. 403, Fourth Floor, Sri Chandra Reddy Pasham Residency, Built Up Area 1000 sft., with an undivided share of land admeasuring 38 sq.yds., out of 896 sq.yds., in survey no. 40/AA situated at Burtonguda Road, Machabolarum Village, GHMC Alwal Circle & Mandal, Medchal-Malkajgiri District who acquired the same vide Registered Sale Deed No. 1264/2017 dated 10-4-2017. **C.Naveen Kumar was unmarried and has expired on 13-11-2022, leaving behind Valli (his Mother) and his sisters C.Laxmi and C.Hemalatha as his legal heirs.**

Whoever has got any claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.